క్లుప్తంగా

ఏపీ టిడ్కో డైరెక్టర్‌కు అభినందన



గోవిందరావుకు మెమొంటో అందజేస్తున్న ఈశ్వరరావు

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవింద రావుకు ఎస్టీఓ నాయకుడు పి.ఈశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. గోవింద రావును ఆయన స్వగృహంలో శనివారం కలిసి మెమొంటోను అందజేశారు. ఏపీ టిడ్కో డైరెక్ట ర్‌గా నియమించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావుకు గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న పురోహితులు

సారవకోట: మండలంలోని తొగిరి గ్రామంలో గల యోగ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ 36వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ క్యాక్రమం నిర్వహిం చినట్లు పురోహితులు పీసపాటి సూర్యనారా యణాచారి తెలిపారు. స్వామి వారిని పుష్పా లంకరణ చేసిన అనంతరం ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నట్లు ఆలయ ధర్మకర్త హరిహరరావు తెలిపారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామంలో విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం శనివారం పాల్గొన్నారు. విశాలాక్షి సమేత విశ్వే శ్వరస్వామి ఆలయం పున:ప్రతిష్టలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పార్టీ నాయ కులు లోలుగు లక్ష్మునాయుడు, గాడు నాగ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎస్‌ఈబీ ఇన్‌చార్జి ఎస్‌ఐగా చంద్రమోహన్



చంద్రమోహన్

పొందూరు: పొందూరు ఎస్‌ఈబీ స్టేషన్ ఇన్‌చార్జి ఎస్‌ఐగా వై.చంద్రమో హన్ నియమితుల య్యారు. ఈ మేరకు శని వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎక్సైజ్ శాఖలో ఇంటిలిజెన్స్ ఎస్‌ఐగా పనిచేస్తు న్నారు. రెండు రోజుల క్రితం పొందూరు ఎస్‌ఈబీ సీఐ, ఎస్‌ఐలుగా పనిచే సిన శ్రీనివాస రావు, మురళీలను ఏసీబీకి పట్టుబడ్డారు. ఎస్‌ఐ మురళి స్థానంలో చంద్రమోహన్ నియమితులయ్యారు.

సహారా ఇండియా ఖాతాదారుల ధర్నా



ధర్నా చేస్తున్న ఖాతాదారులు, ఏజెంట్లు

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి కూడలి వద్ద ఉన్న సహారా ఇండియా కార్యాలయం వద్ద పాలసీదారులు, ఏజెంట్లు శనివారం ధర్నాకు దిగారు. గత పదేళ్లుగా ఖాతాదారులకు సహారా ఇండియా నుంచి ఆర్థికపరమైన చెల్లింపులు జరగడం లేదని సహారా అధికారులను నిలదీశారు. సహార ఇం డియా అధినేత సుబ్రతాయ్ పుట్టిరోజు సంద ర్భంగా పాతపట్నం సహారా కార్యాలయానికి చేరుకుని ధర్నా చేశామని ఏజెంట్లు, పాలసీదా రులు తెలిపారు. గడువు ముగిసిన పాలసీదా రులకు వెంటనే చెల్లింపులు చేయాలని డిమాం డ్ చేశారు.

ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ఎల్.ఎన్.పేట: జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం లో నిర్లక్ష్యం వద్దని గ్రామ సచివాలయ ఉద్యో గులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ సూచించారు. శనివారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. లబ్ధిదా రులు, కొందరు బాధితులు వారి సమస్యల పరిస్కారం కోసం ఫిర్యాదు చేస్తుంటారని, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈఓపీఆర్డీ జి.శ్యామలాదేవి పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



ఆమదాలవలస రూరల్: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- సంక్షేమానికి సాంకేతికత అడ్డుకారాదు
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో నిమ్మతొ ర్లాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సాం కేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివా లయ సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరువ చేయడానికి సచివా లయ, వలంటీర్ల వ్యవస్థలు ఉన్నాయనే విశ్వాసాన్ని ప్రజల్లో నిరంతరం పెంపొందించడానికి కృషి చేయా లన్నారు. సచివాలయ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థా యిలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసు కోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంటే ప్రజలకు ధీమా అని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు అమలు చేస్తున్న పథకాలే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వా నికి శ్రీరామరక్ష అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హత ఉండి పథకాలు రాని కుటుంబాలు ఉంటే వాటిపై ఆరా తీసి అక్కడిక్కడే పరిష్కరించే విధానానికి శ్రీకారం చుట్టాలన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేయడం వల్ల ఎక్కడా దళారీ వ్యవస్థ లేదని, ప్రజలు ఆనందంతో ఉంటున్నారని గుర్తుచేశారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీకి మరింత ఆదరణ పెరుగు తుందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీని వాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, సోమరాజు తేజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తమ్మినేని వేణు, చేపేన కృష్ణ, కూటికుప్పల సన్యాసి రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ వాసుదేవరావు, ఏపీఎం పైడ కూర్మారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు..

మెళియాపుట్టి: మండలంలోని కేరాసింగి సచివాలయం పరిధిలోని నేలబొంతు, గొడ్డ, పొగడవెల్లి, ఆంజనేయపురం, డబారు, సవర ఆంజ నేయపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వ హించారు. గడపగడపకు వెళ్లి నవరత్నాలను వివరిం చారు. గిరిజనంతో కరచాలనం చేస్తూ ముందుకు కదిలారు. పార్టీలకు అతీతంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. గిరి పుత్రులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు పట్టాలు ఇచ్చారని, చాలా ఆనందంగా ఉం దని పలువురు గిరిజనులు తెలిపారు. గొడ్డ గ్రామా నికి చెందిన కోరాడ సుందరరావు రూ.2,08001, కోరాడ శకుంతల రూ.2,27,511, మండంగి ప్రసన్న రూ.2,86,500, ఎన్ని హేమలత రూ.2,40,500, డి.హేమలత రూ.2,11,500, పడాల గౌరమ్మ రూ.2,08,513 లబ్ధి పొందామని ఎమ్మెల్యేకు సంతో షంగా వివరించారు. గతంలో ఎన్నడూ ఇంత వ్యక్తిగత లబ్ధిచేకూరలేదని, సీఎం జగనన్నకు రుణ పడి ఉంటామని తెలిపారు. గిరిజనులకు జగనన్న ఆదుకున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జెడ్పీ టీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మం డల నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, పార్టీ మం డల కన్వీనర్ పల్లి యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, లింగాల సంజీవరావు సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జన్ని కాంతమ్మ, పార్టీ నాయకులు పి.జయమునిరావు, జమ్మయ్య, కూర్మారావు, ఎన్.బాబూరావు, పడాల శ్రీను, రుంకు బాబూరావు, ధర్మారావు, రామచంద్ర మజ్జి, పలు వురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొ న్నారు.



మెళియాపుట్టి: రైతన్నకు నవరత్నాలు, రైతు భరోసా లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హామీలన్నీ అమలు చేశాం

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

పొందూరు: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మలకాం గ్రామంలో శనివారం సాయం త్రం పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అత్యంత పారదర్శకంగా పాలన అందిస్తున్న ఏకైన నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ కాలనీలో రోడ్డు కావాలని, తాగునీటి కుళాయిలు బాగుచే యాలని మహిళలు కోరారు. పార్టీ మండల కన్వీ నర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, నాయకులు వడగ మోహన్, గూనాన కృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. హిరమండలం మండల కేంద్రంలో గల సత్యనారాయణ కల్యాణ మండపంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై పార్టీ మం డల కన్వీనర్ మీసాల రామకృష్ణ అధ్యక్షతన మం డల నాయకులతో శనివారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని 13 సచివాలయాల్లో 9 సచివాల యల్లో గడపగడపకు కార్యక్రమం పూర్తిచేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రూ.20 లక్షల నిధు లతో అభివృద్ధి పనులు చేసినట్లు వెల్లడించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటప్రకారం వంశ ధార ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ.216.17 కోట్ల అద నపు పరిహారం మంజూరుచేశారని గుర్తుచేశారు. ఇప్పటికే రూ.162 కోట్ల పరిహారం అర్హుల బ్యాంకు ఖాతాల్లో జమచేశామని, మిగిలిన మొత్తం త్వరలో అందిస్తామన్నారు. టీడీపీ అరాచక పాలనకు స్వస్తిప లికి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా తోడుగా నిలబ డాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సుందరమ్మ, చిరంజీవి, చిన్నయ్య, అప్పన్న, వైఎ స్సార్‌సీపీ నాయకులు మీసాల రామారావు, మాధ వరెడ్డి, శ్రీనివాసరావు, సురేష్, ఆనందరావు, నాగేశ్వ రరావు పాల్గొన్నారు.

ఘనజీవామృతంతో బహుళ ప్రయోజనాలు



ఘనజీవామృతాన్ని తయారు చేస్తున్న రైతులు

కొత్తూరు: ఘనజీవామృతంతో బహళ ప్రయోజ నాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రెనీ ఎస్.సూర్యనారాయణ అన్నారు. మండలం లోని సోమరాజపురలో 400 కిలోల ఘణనజీవామృ తాన్ని శనివారం తయారుచేశారు. ఖరీఫ్‌లో సాగు చేయనున్న వరి పొలంలో నవధాన్యాల సాగుకు ముందు ఎకరాకు 400 కిలో ఘనజీవామృతం వేయడం వల్ల ఆరోగ్యకరమై పంట పండుతుం దన్నారు. రసాయిన ఎరువుల వాడకం తగ్గుతుంద న్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా తయారుచేసిన ఘనజీవామృతంతో భూమి సారవంతం కావడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రతీ రైతు ఘనజీవామృతాన్ని తయారు చేసుకోవా లన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళ సం ఘాల సభ్యులు పాల్గొన్నారు.

రేగాన మృతి పార్టీకి తీరనిలోటు



రేగాన కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: అంధవరం మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు రేగాన నరసునాయుడు మృతి వైఎస్సార్ సీపీకి తీరనిలోటని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కుటుంబ పెద్ద రాంబాబు శనివారం పరామర్శించారు. నరసునాయుడు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పరామ ర్శించిన వారిలో ఎంపీపీ వాన గోపి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ సొసైటీ అధ్య క్షుడు ఎం.శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు సకాలంలో పూర్తిచేసేందుకు లబ్ధిదారులు చర్యలు తీసుకోవాలని దబ్బపాడు సర్పంచ్ ముద్దాడ మోహిని అన్నారు. గ్రామంలో జగనన్న లబ్ధిదా రులకు పట్టాలు పంపిణీ చేసిన స్థలంలో ఇళ్ల నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ఇంటి నిర్మాణ పనుల దశల వారిగా బిల్లుల చెల్లింపు జరు గుతుందన్నారు. రెండు, మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు. వైఎ స్సార్‌సీపీ నాయకులు ముద్దాడ లక్ష్మణరావు, పల్లి అప్పలనాయుడు, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విత్తన నమోదు వేగవంతం

ఎల్.ఎన్.పేట: ఈ ఏడాది ఖరీఫ్ వరిసాగు కోసం విత్తనాలు కావాల్సిన రైతులు వారి వివరాలను ఆర్‌బీకేల్లో నమోదు చేసుకునే ప్రక్రియ వేగవం తం చేయాలని ఏఓ పైడి లతశ్రీ సూచించారు. ఇప్పటికే అన్ని ఆర్‌బీకేల్లో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు విత్తనాల కోసం రైతుల పేర్లు నమోదు చేస్తున్నారన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకుని వెళ్లి విత్తనాల కోసం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వారం రోజుల్లో విత్తనాలు సరఫరా చేస్తామని తెలిపారు. మంగళవారం నాటికి అన్ని రైతు భరోసా కేంద్రాలకు విత్తనాలు చేరుకుంటాయని, ఆదే రోజునుంచి పంపిణీ చేస్తామన్నారు.


ప్రమాదాల నివారణకు చర్యలు



రొడ్డుపై అడ్డంకులను తొలగిస్తున్న పోలీసులు

పోలాకి: రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వం తు చర్యలు తీసుకుంటున్నట్లు పోలాకి ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. పోలాకి–నరస న్నపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్లు, మలుపులు వద్ద ఉన్న అడ్డంకులను శనివారం తొలగించారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించాలన్నారు. లైసెన్స్ లేకుండా యువకులు బైక్ నడపొద్దని, తల్లిదం డ్రులు సైతం ఈ విషయంలో బాధ్యత వహించా లన్నారు.

సరిహద్దులో వాహన తనిఖీలు



నీలమణిదుర్గ ఆలయం వద్ద తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ మహమ్మద్ యాసీన్

పాతపట్నం: ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంత మైన పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ చెక్ పోస్టు, నీలమణిదుర్గ ఆలయం వద్ద ఎస్‌ఐ మహమ్మద్ యాసీన్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహనదారులు చాలా మంది నిబంధనలు పాటించడం లేద న్నారు. సరిహద్దు ప్రాంతంలో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, వాహనం పేపర్లు ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించిన లోడుతో వాహనాలను నడ పొద్దన్నారు.

షట్టర్లు బాగుచేయాలి

సరుబుజ్జిలి: వంశధార కుడి ప్రధాన కాలువ, పిల్ల కాలువలో పలుచోట్ల షట్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగునీటిక ష్టాలు తప్పేలాలేదు. రొట్టవలస వద్ద గల 19ఎల్ పిల్ల కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండింది. కాలువ నిండా మట్టిపోగులు సాగునీటికి అవరోధం గా ఉన్నాయి. మూలసవలాపుర సమీపంలోని యరగాం–పురుషోత్తపురం ఓపెన్‌హెడ్ చానల్ షట్టర్లు కూడా పాడయ్యాయి. ప్రతీఏటా పంట చేతికి అం దివచ్చేదశలో నీరు అందక పాడుతుందని రైతులు తెలిపారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ముఖలింగేశ్వరుని సన్నిధిలో ట్రిపుల్ ఐటీ వీసీ

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో కొలువైన మధుకేశ్వరుని శనివారం ట్రిపుల్ ఐటీ వైస్ చాన్సలర్ ఎం.విజయ్ కుమార్ దర్శించుకు న్నారు. అర్చకులు స్వామి వారి చరిత్ర, గోలెం విశేషాలు వివరించి తీర్థ ప్రసా దాలు అందజేశారు.

ఆలయాల నిర్మాణంతో భక్తిభావం



పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: గ్రామాల్లో ఆలయాల నిర్మాణాల వల్ల శాంతి, భక్తిభావంతోపాటు లోక కల్యాణం జరుగు తుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బసివాడలో నిర్మాణం జరిగిన పంచముఖ ఆలయంలో ఆంజనేయ స్వామిని శనివారం దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. గ్రామాల్లో హోమాలు, పూజలు జరిగి పాడి పంటలు బాగా పండుతాయన్నారు. ఎంపీపీ వాన గోపి, అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, సర్పంచ్ బుడ్డల శ్రీనివాస్, ఎంపీటీసీ బండి ఎర్రన్న, వైఎస్సా ర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



గురుగుబెల్లి ఓంశ్రీ ప్రకాశ్



కూన రిషిత

ఆమదాలవలస రూరల్: మండ లంలోని బెలమాం గ్రామ పం చాయతీ లొద్దలపేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గురుకుల పాఠ శాలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం డి.అప్పలనాయుడు శనివారం తెలిపారు. లొద్దలపేట గ్రామానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి గురుగుబెల్లి ఓంశ్రీ ప్రకాశ్ గురు కుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 92 మార్కులతో రాష్ట్ర స్థాయిలోనే 15వ ర్యాంకు సాధించి ఎస్‌ఎం పురం గురుకుల పాఠశాలకు ఎంపికై నట్లు తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన కూన రిషిత 75 మార్కులు సాధించి వమరవెల్లి గురుకుల పాఠశాలకు ఎంపికైందన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు

- అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన
- స్పీకర్ తమ్మినేని సీతారాం



చిన్నజొన్నవలసలో మంచినీటి కుళాయిలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పొన్నాంపేట కాలనీ, రామచం ద్రాపురం గ్రామాల్లో రూ.90 లక్షల వ్యయంతో ఇం టింటికీ ఏర్పాటు చేయనున్న మంచినీటి కుళాయిల కార్యక్రమానికి శనివారం శంకుస్థాపన చేశారు. చిన్నజొన్నవలస గ్రామంలో రూ.36 లక్షల నిధు లతో ఏర్పాటు చేసి ఇంటింటికీ మంచినీటి కుళా యిల కార్యక్రమాన్ని ప్రారంభించారు. వంశధార, నాగావళి నదుల మధ్య ఆమదాలవలస నియోజక వర్గం ఉన్నా.. గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను అధిగ మించేందుకు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని అందుబా టులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జల్‌జీవన్ పథకంలో భాగంగా రూ.235 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో రహ దారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పిం చడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువ చ్చారన్నారు. సర్పంచ్ చల్లా ఉష, ఎంపీటీసీ సభ్యురాలు కొల్లి యమున, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మం డల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయ కులు గొంటి కృష్ణ, చల్లా సింహాచలం, మండల నారాయణరావు, రౌతు శ్రీనివాసరావు, మానుకొం డ వెంకటరమణ, రెడ్డి నర్సింగరావు, గంగ్రెడ్డి రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్య నారాయణ, జేఈ చంద్రమౌళి, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, పంచాయతీ కార్యదర్శి పి.ర మణమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ సేవలు మరింత విస్తృతం



ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు ఆహ్వానాన్ని అందిస్తున్న డీసీసీబీ చైర్మన్, సీఈఓ

పోలాకి: జిల్లాలో డీసీసీబీ సేవలు మరింత విస్తృతం చేయనున్నామని చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అన్నారు. సీఈఓ వరప్రసాద్‌తో కలిసి మబగాంలోని మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను శనివారం కలిశారు. ఈ నెల 13న శ్రీకాకుళంలో అదనపు కార్యాలయం ప్రారంభ ోత్సవానికి ఆహ్వానాన్ని అందించారు. సుమారు రూ.70 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన డీసీసీబీ పైఅంతస్తు కార్యాలయం అందుబాటులోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో బ్యాంకింగ్ సదుపా యాల కల్పిస్తామన్నారు. డీసీసీబీ అభివృద్ధికి చర్యలు చేపడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. నరసన్నపేట ఎంపీపీ కరిమి రాజేశ్వరరావు, దూకులపాడు సర్పంచ్ అల్లు అసిరినాయుడు తదిత రులు ఉన్నారు.

90 శాతం రాయితీపై వరి విత్తనాల పంపిణీ



గిరిజన రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్త నాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. శనివారం మండలం లోని గొడ్డ గ్రామంలోరైతులకు వరి విత్తనాలను 90 శాతం రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన రైతులకు ఏ ప్రభుత్వాలు ఇవ్వని రీతిలో జగనన్న ప్రభుత్వం రాయితీలను కలి ప్తుందన్నారు. బస్తా విత్తనం ఖరీదు రూ.1143 అయితే ప్రభుత్వం కేవలం రూ.120 లకే అందిస్తుం దన్నారు. కంది విత్తనాలు గట్లపై వేసుకుని అధిక ఆదాయం పొందేవిధంగాలా ప్రభుత్వం నుంచి ఉచి తంగానే అందిస్తున్నామన్నారు. ప్రతీ గిరిజన రైతు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో ఆర్‌వోఎఫ్ఆర్ రైతులకు కూడా రైతు భరోసా జమ అయిందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, మండల వైఎ స్సార్‌సీపీ నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తరులో ఫ్యామిలీ డాక్టర్

కొత్తూరు: కొత్తూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మాన్ని కురిగాం పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మంచానికి పరిమితమైన రోగుల ఇం టికి వెళ్లి వైద్య పరీక్షలు చేపట్టి మందులు అందజే శారు. గర్భిణులు వైద్య పరీక్షలు నిర్వహించారు.